ఏనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ సందర్శన

సిద్దిపేట, నవంబర్ 27 : సిద్దిపేట పట్టణంలోని ఏనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ బుధవారం పరిశీలించారు. సందర్భంగా సెంటర్లో ఇప్పటి వరకు ఎన్ని కుక్కలకు ఆపరేషన్లు చేశారు.. వాటి సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలను, సంరక్షణ గదులను పరిశీలించారు. ఆరో వార్డులోని డంపింగ్ యార్డులో తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి, ఎరువుల తయారీ విధానం, ఇప్పటి వరకు ఎన్ని ఎరువులు విక్రయించారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటింటి కుటుంబ సర్వే దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు.

సెంటర్ ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశిత్ కుమార్, అర్బన్ మండల తహసీల్దార్ సలీం, మున్సిపల్ ఆర్వో శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్ వనిత, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్‌లో తాగునీటికి కటకట

నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

తహసీల్ కార్యాలయానికి బిందెలతో నీళ్లను మోస్తున్న అటెండర్

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 27 : మద్దూరు మండల కేంద్రంలోని తహసీల్‌లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తున్నాయి. తహసీల్‌కు ప్రత్యేకంగా ఎలాంటి బోరుమోటర్ లేకపోవడంతో గ్రామ పంచాయతీ సరఫరా చేసే మిషన్ భగీరథ నల్లా నీటిపైనే ఆధారపడుతున్నారు. మిషన్ భగీరథ నల్లా నీరు తెల్ల వారుజామున వస్తుండడంతో ఆ నీటిని నిల్వ చేసుకునేందుకు ఎలాంటి సంపులు, ట్యాంక్‌లు లేక పోవడంతో నీరంతా వృథాగా పోతుంది. కార్యాలయం వేళలో నీటి సరఫరా నిలిచి పోవడంతో నీటి కటకట ఏర్పాడుతుంది. నిత్యం వందల సంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. వీరంతా తాగునీటి కోసం అల్లాడిపోయే పరిస్థితి నెలకొంది. అధికారులు తక్షణమే స్పందించి తహసీల్‌లో ప్రత్యేకంగా బోరుబావిని తవ్వి సంపులు, ట్యాంక్‌లు నిర్మించి వాటిలో నీళ్లు నిల్వ ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్ పాలనలో అర్భాటాలే.. అభివృద్ధి శూన్యం

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాముని శ్రీనివాస్

చిన్నకోడూర్, నవంబర్ 27 : దీక్ష దివస్‌ను ఘనంగా జరుపుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని చిన్నకోడూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ కోరారు. చిన్నకోడూరు మండలంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్నా గ్రామాల్లో పార్టీ నాయకుల ఆర్భాటాలు ఎక్కువ కనిపిస్తున్నాయే తప్ప అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని మండిపడ్డారు. గ్రామాల్లో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు ఒక్క కొబ్బరికాయను కొట్టారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో గంగాపూర్ సొసై టీ చైర్మన్ కనకరాజు, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఏమిరెడ్డి భూమిరెడ్డి, జంగిటి శ్రీనివాస్, మైలారం మాజీ సర్పంచ్ ఎల్లయ్య, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గుజ్జరాజు, తేల్ల కుమార్, తదితరులు ఉన్నారు.

మారని లోకం.. తీరుకు నిదర్శనం

నాగారం రోడ్‌లో చెత్త వేయొద్దని హెచ్చరించిన ప్రాంతంలో పారబోసిన చెత్త

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 27 : మంచి మాటలు ఎన్నిచెప్పినా.. అక్షర రూపంలో హెచ్చరికలు చేస్తూ బ్యానర్లు కట్టినా ఈ లోకం తీరు ఇంతేనేమో.. అయినా ఈ లోకంతీరు మారదని మున్సిపల్ అధికారులు వాపోతున్నారు. ఆక్కడ చెత్త వేయొద్దు అని పలు మార్లు ఆ ప్రాంత వాసులకు చెప్పినా వినడం లేదు. ఆక్కడ చెత్తవేస్తే తొలిగించమని తెలిపారు. చివరకు చెత్తవేస్తే వెయ్యి జరిమానా కూడా విధిస్తామని హెచ్చరిస్తూ బ్యానర్‌ను సైతం పెట్టినా ఎవరూ చెవికి ఎక్కడంలేదు. హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రహదారిలోని వెంకటేశ్వర సినిమా థియేటర్ పక్కన చెత్తవేయొద్దని బ్యానర్ పెట్టినప్పటికీ ఆ ప్రాంతంలోనే చెత్తచెదారం పారబోస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలోని పందులు, కుక్కలు వాటిని చిందరవందర చేస్తుండటంతో ఆ ప్రాంతమంతా అస్తవ్యస్తంగా మారుతున్నది. రహదారుల పక్కన చెత్తవేయకుండా మున్సిపల్ అధికారులు సరైన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

వివాహానికి చేయూత

సిద్దిపేట అర్బన్ : పాఠశాల వేదికను ప్రారంభిస్తున్న మహేందర్‌రెడ్డి

సిద్దిపేట టౌన్, నవంబర్ 27 : నిరుపేద వధువు వివాహానికి సిద్దిపేట ఆలయన్స్ క్లబ్ చేయూతగా నిలిచింది. వధువు అంజనా వివాహానికి కాచం రేఖ సతీశ్ దంపతులు పుస్తెమట్టెలను, పెండ్లి సామగ్రిని బుధవారం అందజేశారు. క్లబ్ గవర్నర్ బాలచంద్రం, ప్రతినిధులు ఆత్మరాములు, సోమవనజ, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

సిద్దిపేట అర్బన్, నవంబర్ 27 : సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి సొంత డబ్బులతో నిర్మించిన పాఠశాల వేదిక బుధవారం ప్రారంభించారు. సుమారు రూ. 1.50 లక్షలతో వేదికను నిర్మించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీ పరీక్ష బ్రోచర్ ఆవిష్కరణ

పాత్ ఫైండర్ కో ఆర్డినేటర్ పంజ రమేశ్‌ను సన్మానిస్తున్న డీఈవో

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 27 : జిల్లా స్థాయిలో నిర్వహించే పాత్ ఫైండర్ పోటీ పరీక్ష బ్రోచర్‌ను బుధవారం కొండపాక మండలంలోని దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాత్ ఫైండర్ జిల్లా స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాన్ని 6,7,8 తరగతుల విద్యార్థులకు పాత్ పైండర్ ఆర్గనైజేషన్ వారు ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాత్ పైండర్ కో ఆర్డినేటర్ పంజ రమేశ్‌ను డీఈవో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిమార్గంలో జీవనం సాగించాలి

వర్గల్ నాచగిరిక్షేత్రంలో జరుగుతున్న కార్తికమాస దీపోత్సవంలో భాగంగా బుధవారం శ్రీలక్ష్మీనృసింహ స్వామిని శ్రీ మాధవానందసరస్వతీ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్తికదీపోత్సవంలో పాల్గొని భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. భక్తిమార్గంలో జీవనం సాగించాలని సూచించారు. ఈ వో అన్నపూర్ణ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. -వర్గల్, నవంబర్ 27

హుస్నాబాద్‌కు కొత్తశోభ

- నేడే మున్సిపల్ నూతన కార్యాలయ భవనం ప్రారంభం
- రూ. 5 కోట్లతో అన్నిహంగులతో నూతన భవనం నిర్మాణం

హుస్నాబాద్‌లో నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనం

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 27 : హుస్నాబాద్ పట్టణంలోని ఆఫీస్‌రోడ్‌లో నూతనంగా రూ. ఐదు కోట్లతో నిర్మితమైన మున్సిపల్ భవనాన్ని గురువారం ప్రారంభించనున్నారు. పెరుగుతున్న జనాభాకనుగుణంగా మున్సిపల్‌లో వివిధ విభాగాలను ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం ఉన్న భవనం ఇరుకుగా మారింది. దీంతో నూతన విశాలమైన భవనం నిర్మించాలని పట్టణ ప్రజలు, పాలకవర్గ సభ్యుల విన్నపం మేరకు ఫిబ్రవరి 2022లో అప్పటి ప్రజాప్రతినిధులైన తన్నీరు హరీశ్‌రావు, వొడితెల సతీశ్‌కుమార్ నూతన భవనం కోస శంకుస్థాపన చేశారు. ఇందుకు టీయూఎఫ్‌ఐడీసీ కింద రూ. నాలుగుకోట్లు సైతం మంజూరు చేశారు. ఇటీవల ప్రహరీ, ఫర్నిచర్ తదితర పనుల కోసం మరోకటి ప్రభుత్వం మంజూరు చేయడంతో భవన నిర్మాణం పూర్తిచేసుకుని గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభం కానున్నది. హుస్నాబాద్‌కు తల మానికంగా మున్సిపల్ నూతన భవనం నిలిచిపోతుందని మునిసిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రస్తుత, మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రజలను సైతం ఆహ్వానించినట్లు ఆమె వివరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, నవంబర్ 27: మండల పరిధిలోని శ్రీగిరిపల్లి గ్రామానికి చెందిన పాండవుల శ్రీకాంత్‌కు బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి రూ.27 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రవీందర్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట అర్బన్, నవంబర్ 27 : మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన డెంగీ బాధితుడు మస్కు రాజిరెడ్డికి సీఎంఆర్ఎఫ్ చెక్కును సామాజికవేత్త బాలరాజ్ కృష్ణమూర్తి బుధవారం అందజేశారు. పేదలు సీఎంఆర్ఎఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొండపాకలో..

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 27 : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందిన కొండపాక మండలంలోని దుద్దెడకు చెందిన కుసుంభ శ్యామలకు రూ.30వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.కార్యక్రమంలో చిక్కు డు భాను, పల్లె బాబు, గాధగోని రాకేశ్‌గౌడ్, బస్వరాజ్ నవీన్ చందు, బాకీ నవీన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల ఆకస్మిక తనిఖీ

తనిఖీ చేస్తున్న విద్యాధికారి రవీందర్

చిన్నకోడూరు, నవంబర్ 27 : చిన్నకోడూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో అధ్యాపక బృందంతో సమావేశం ఏర్పాటు చేసి రాబోయే మార్చి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలను తేవాలని సూచించారు. కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని విలువైన సూచనలు ఇచ్చారు. ఇటీవల ఫుట్‌బాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికైన ఇంటర్మీడియట్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని చైత న్యశ్రీని అభినందించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస్, అధ్యాపక బృందం ఉన్నారు.

హనుమాన్ దేవాలయ అభివృద్ధికి విరాళం

విరాళాన్ని గ్రామస్తులకు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, నవంబర్ 27 : సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్‌లో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ అభివృద్ధికి, మిగులు పనులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ప్రభుత్వంలో హరీశ్‌రావు రూ. 10 లక్షలు నూతన ఆలయ నిర్మాణానికి మంజూరు చేయగా, మిగులు పనుల కోసం మరో రూ. లక్ష అవసరం ఉన్నాయని గ్రామస్తులు హరీశ్‌రావు దృష్టికి తీసుకరాగా, స్పందించిన ఎమ్మెల్యే హరీశ్‌రావు రూ. లక్ష ఇచ్చారు. ఈ మొత్తంను మాజీ ఎంపీపీ చందర్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, రైతు బంధుమండలాధ్యక్షుడు మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు యాదయ్య బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గ్రామస్తులకు, మాజీ గ్రామ సర్పంచ్ భిక్షపతికి గ్రామస్తులకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి కృషి కోసం మరో లక్ష విరాళంగా ఇచ్చి గొప్ప దాతృత్వాన్ని చాటుకున్నారని హరీశ్‌రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్ పామ్ సాగు లాభదాయకం

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి అనిల్ కుమార్

గజ్వేల్, నవంబర్ 27 : ఆయిల్‌పామ్ పంటసాగు చేస్తే రైతులకు నికర ఆదాయం పెరుగుతుందని ఆయిల్ ఫైడ్ జిల్లా ఇన్‌చార్జి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బెజుగామలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వరి ఇతర పంటలతో పోల్చితే ఆయిల్‌పామ్‌తో ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. ఏవో నాగరాజు, ఉద్యనశాఖాధికారి సౌమ్య, రైతులు శివారెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ, బాబు పాల్గొన్నారు.

రాయపోల్‌లో..

రాయపోల్, నవంబర్ 27 : రైతులు ఆయిల్‌పామ్ పంటను సాగు చేసి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే అవకాశం ఉందని జిల్లా ఉద్యవన శాఖ అధికారి సువర్ణ రైతులకు సూచించారు. అంకిరెడిపల్లి,వడ్డేపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. ఉద్యాన వనశాఖ రమేశ్, ఫీల్డ్ ఆఫీసర్, ఆంజనేయులు, ఏఈవో స్వర్ణలత ఉన్నారు

కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలి

వినతి పత్రం అందజేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

మిరుదొడ్డి, నవంబర్ 27 : కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం మిరుదొడ్డి మండలాధ్యక్షుడు మహేశ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డి మానవ వనరుల కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసి విద్యాశాఖ సమగ్ర కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఈవో ప్రవీణ్ బాబుకు వినతి పత్రం అందజేశారు. 15 రోజుల్లో సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని ఆయన హెచ్చరించారు. కాంట్రాక్టు ఉద్యోగులు కిష్టయ్య, మతిన్, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన

వర్గల్‌లో నిరసన తెల్పుతున్న కాంట్రాక్టు ఉద్యోగులు

వర్గల్, నవంబర్ 27 : మండలకేంద్రంలో బుధవారం సమగ్రశిక్షా ఉద్యోగులు రెండోరోజు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న తీరు మంచి కాదని వెంటనే రెగ్యులైజర్‌తో పాటు, పేస్కేల్ వేతనాలు చెలించాలని సమగ్ర శిక్షా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి, జిల్లా ప్రధానకార్యదర్శి నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కరుణాకర్, భూపాల్‌గౌడ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

జగదేవపూర్ నవంబర్ 27 : మండల కేంద్రం జగదేవ్‌పూర్‌కు చెందిన వంటేరు సందీప్‌రెడ్డి (32) వ్యాపారంలో లాస్ రావడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. మనస్తాపం చెందిన సందీప్‌రెడ్డి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారంతో బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ లింగం లొకేషన్ ద్వారా అతని ఇంటికి చేరుకొని డోరు పగుల గొట్టి ఉరి వేసుకున్న యువకునిన కిందకు దించి వెంటనే సీపీఆర్ చేసి స్పృహ వచ్చిన తర్వాత కుటుంబీకులతో గజ్వేల్ దవాఖానకు తరలించారు. అపస్మారక స్థితిలో ఉన్న యువకుడిని రక్షించిన కానిస్టేబుల్‌లింగంను పోలీస్ కమిషనర్ అభినందించినట్లు గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి తెలిపారు. త్వరలో కానిస్టేబుల్‌ను కమిషనర్ రివార్డు అందించి సన్మానించనున్నట్లు తెలిపారు. విషయం సోషల్ మీడియా ద్వారా తెలవడంతో సీపీఆర్ చేసిన కానిస్టేబుల్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

బాల్య వివాహాలను అరికట్టాలి

గజ్వేల్ : విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జడ్జి ప్రియాంక

హుస్నాబాద్ : సదస్సులో మాట్లాడుతున్న సివిల్ జడ్జి కృష్ణతేజ

సిద్దిపేట టౌన్: న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి స్వాతిరెడ్డి

సిద్దిపేట టౌన్,నవంబర్ 27 : బాల్య వివాహాలను అరిట్టాల్సిన బాధ్యత అందరిపైన ఉందని జడ్జి స్వాతిరెడ్డి సూచించారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కోర్టు సమావేశం మందిరంలో బాల్ వివాహ ముక్త్ భారత్ కాంపెయిన్‌లో భాగంగా ఎన్జీవోస్, సఖీ, భరోసా, షీటీమ్, మహిళలతో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. సాయిరమాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిస్తే 1098 టోలో ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. న్యాయవాదులు,ఎన్జీవోస్ స్వరూపరాణి, భరోసా షీటీమ్ సభ్యులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, నవంబర్ 27: బాల్య వివాహాలను అరికడదామని బాలికల బంగారు భవిష్యత్‌ను కాపాడుదామని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక అన్నారు. ప్రజ్ఞాపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగాస్వాములు కావాలన్నారు. బాల్య వివాహాల అరికట్టడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేయాలని సూచించారు. సీఐ సైదా, హెచ్ఎం శారద, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

హుస్నాబాద్, నవంబర్ 27: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుస్నాబాద్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ తేజ్ అన్నారు.హుస్నాబాద్ పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు జేరిపోతుల కిరణ్, ఉప్పరపల్లి సంపత్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై పోలీసుల దాడులు

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 27: మద్దూరు, ధూళిమిట్ట మండల్లాలోని వివిధ గ్రామాల్లో బుధవారం రాత్రి పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఎస్సై షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పోలీసులు మద్దూరు మండలంలోని లద్నూర్, ధూళిమిట్ట మండలంలోని కొండాపూర్, జాలపల్లిలో అక్రమంగా నడుపుతున్న బెల్ట్‌షాపుల్లో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పెద్ద ఎత్తున మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బ్రూస్‌లీకి నివాళి

హుస్నాబాద్, నవంబర్ 27 : పట్టణంలోని తెలంగాణ మైనార్టీ పాఠశాలలో బుధవారం బ్రూస్ లీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రూస్‌లీ జయంతి సందర్భంగా విద్యార్థినుల ఆత్మరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన సెల్ఫ్‌డిఫెన్స్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కంటె రాజు, ప్రిన్సిపాల్ సత్యలక్ష్మీ, ఉపాధ్యాయులు మానస, అయేషా, స్వప్న, వేముల జగదీశ్, హర్షిత, రవళి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే సమాచారం ఇవ్వాలి

సిద్దిపేట టౌన్, నవంబర్ 27 : గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు హెచ్చరించారు. వన్‌టౌన్ సర్కిల్ పరిధిలో బుధవారం గంజాయి, మత్తు పదార్థాల నివారణకు నార్కోటిక్స్ డాగ్స్‌తో అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలను నిర్వహిస్తున్న పోలీసులు

ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడి ఎన్నిక

హుస్నాబాద్‌రూరల్, నవంబర్ 27: ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడిగా కొలుగూరి అశోక్‌ను ఎన్నుకున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్‌నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం హుస్నాబాద్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అశోక్‌ను ఎన్నుకోవడంతో పాటు మండల అడహక్ కమిటీని నియమించినట్లు ఆయన చెప్పారు. మండల అధికార ప్రతినిధిగా పొన్నాల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బోయిని రాజశేఖర్‌లను ఎన్నుకున్నారు.

ప్రజా సంకల్ప దీక్ష స్థల పరిశీలన

చేర్యాల, నవంబర్ 27 : జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా అంగడి బజార్‌లో నిర్వహించే ప్రజా సంకల్ప దీక్ష సభాస్థలాన్ని బుధవారం చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజా సంకల్ప దీక్షకు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల నుంచి అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలిరానున్నట్లు తెలిపారు.

తాటి చెట్లు తొలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కొమురవెల్లి, నవంబర్ 27 : మండలంలోని కిష్టంపేటలో ఎలాంటి పర్మిషన్ లేకుండా తాటి చెట్లు తొలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు బుధవారం ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతోఎక్సైజ్ ఎస్సై సురేశ్ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని తాటి చెట్లు తొలిగించిన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పంజాల నర్సింహులుగౌడ్, లింగంపల్లి కనకయ్యగౌడ్, తాళ్లపల్లి కనకయ్య, లింగంపల్లి సాగర్, కరుణాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

గజ్వేల్, నవంబర్ 27 : మద్యం తాగి వాహనాలు నడిపిన మందుబాబులను బుధవారం ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి రూ.15 వేల జరిమానాను మెజిస్ట్రేట్ ప్రియాంక విధించినట్లు ట్రాఫిక్ సీఐ మురళి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి రోజు డ్రంకన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించనున్నారు.

అదుపు తప్పి లారీ బోల్తా..

గజ్వేల్, నవంబర్ 27 : అదుపుతప్పి ఇటుకలారీ బోల్తా పడిన సంఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని కొడకండ్లలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే రాజీవ్ రహదారి పక్కనే మూలమలుపు వద్ద లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడడంతో అప్పుడే పాఠశాలకు బయలు దేరుతున్న జశ్వంత్, మణిదీప్, అఖిలేశ్, కరుణశ్రీ వెళ్తుండగా ఒకరికి స్వల్పంగా గాయాలయ్యాయి. ఇంటి ముందలు ఇటుకలారీ బోల్తా పడడంతో పెనుప్రమాదం తప్పింది.

గుడికందుల జడ్పీ పాఠశాలకు సీసీ కెమెరాల బహూకరణ

తొగుట, నవంబర్ 27 : పాఠశాల ఆవరణలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయని మిరుదొడ్డి ఎస్సై బి.పరశురాములు, ఎంఈవో వడ్ల కొండ నర్సయ్య అన్నారు. బుధవారం తొగుట మండలంలోని గుడికందుల జడ్పీ పాఠశాలకు ఎన్నోర్స్‌మెంట్ ఎస్సై అంబిగల్ల సాయి ప్రసాద్ సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన 4 సీసీ కెమెరాలను బహ